క్లుప్తంగా

‘పరీక్షా పే చర్చ’పై విద్యార్థులకు అభినందన



ప్రశంసా పత్రాలు పొందిన విద్యార్థులతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

రోలుగుంట: ప్రధాని మోదీతో నిర్వహించిన పరీక్షా పే చర్చ కార్యక్రమంలో పాల్గొన్న కుసుర్లపూడి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు 24 మందికి ఢిల్లీ నుంచి ప్రశంసా పత్రాలు వచ్చినట్లు హెచ్‌ఎం శెట్టి మోహనరావు బుధవారం తెలిపారు. దేశవ్యాప్తంగా 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థుల నుంచి సలహాలు, సూచనల సేకరణ, విద్యార్థుల సామర్థ్యంపై నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు స్కూల్ సోషల్ టీచర్ అప్పన రాంబాబు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఆన్‌లైన్‌లో విద్యార్థులు పంపిన సూచనలను ప్రశంసిస్తూ సర్టిఫికెట్లు రావడంపై పాఠశాల సిబ్బంది, సర్పంచ్ మడ్డు అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ కొల్లు సన్యాసినాయుడు, హైస్కూల్ పీఎంసీ చైర్మన్ గొల్లు రాజబాబు తదితరులు స్వీట్లు పంచిపెట్టారు.

చదువులో రాణిస్తేనే ఉన్నత భవిత



వ్యక్తిత్వ వికాసం బుక్‌లెట్‌లను అందించిన బాబు, సూర్యప్రకాశరావు, ఖాసిం

కె.కోటపాడు: విద్యార్థులు చదువుల్లో రాణించి, ఉన్నత లక్ష్యాలను అధిగమించాలని యువజన సర్వీసుల శాఖ(సెట్విస్) రీసోర్స్ పర్సన్ ఎస్‌ఏ బాబు అన్నారు. కె.కోటపాడు అయ్యన్న జూనియర్, డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సెట్విస్ ఆధ్వర్యంలో బుధవారం వ్యక్తిత్వ వికాసంపై కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సెట్విస్ అధికారి బి.సూర్యప్రకాశరావు మాట్లాడుతూ యువకులు నైపుణ్యాభివృద్ధి పెంపులో మెళకువలను నేర్చుకోవాలన్నారు. విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం బుక్‌లెట్‌లను అందించారు. కార్యక్రమంలో అయ్యన్న విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎస్‌కే ఖాసిం పాల్గొన్నారు.

అమర వీరుల సేవలు చిరస్మరణీయం



కుండలో మట్టి వేస్తున్న ఎంపీపీ పైల రాజు

రావికమతం: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా నా మట్టి- నా దేశం కార్యక్రమా న్ని నిర్వహించారు. ఎంపీపీ పైల రాజు, ఎంపీడీవో వెంకన్నబాబు పాల్గొని మాట్లాడుతూ ప్రధాని మోదీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారత దేశ మట్టి పవిత్రమైనదన్నారు. మన దేశ సంస్కృతిని రక్షించుకోవడమే కాక, దేశ రక్షణ కోసం అమరులైన వీరులను, సేవలందిస్తున్న సైనికులను సదా స్మరించుకోవడం కనీస ధర్మం అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కొమార ప్రసాద్, గాలి రమణబాబు పాల్గొన్నారు.

రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం

మాకవరపాలెం: భూముల రీ సర్వేతో ఏళ్లతరబడి సమస్యలు పరిష్కారమవుతున్నాయని ఎంపీపీ రుత్తల సత్యనారాయణ అన్నారు. మండలంలోని నారాయణరాజుపేటలో భూముల రీ సర్వే పూర్తి కావడంతో బుధవారం పంచాయతీ కార్యాలయంలో 110 మంది రైతులకు హక్కు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని 13 రెవెన్యూ గ్రామాల్లో ఇప్పటికే రీ సర్వే పూర్తి చేసి, రైతులకు హక్కు పత్రాలను అందించామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాదరావు, సర్పంచ్ పీలా వరలక్ష్మి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, నాయకులు సూరిబాబు, శ్రీను, వీఆర్వో కుమార్, కార్యదర్శి జ్యోతీరాణి పాల్గొన్నారు.

పశువుల ఆస్పత్రి మరమ్మతులకు నిధులు

మాడుగుల రూరల్: మండలంలోని ఎం.కోడూరు గ్రామంలో పశువుల ఆస్పత్రి భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో దీని మరమ్మతులకు స్థానికులు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు గతంలో మొరపెట్టుకున్నారు. దీనిపై స్పందించిన ఆయన రూ.2 లక్షల నిధులు మంజూరు చేసినట్లు సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు బుధవారం తెలిపారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సహకారంతో, స్థానిక ఎంపీపీ వేమవరపు రామధర్మజ ఈ నిధులు మంజూరుకు చొరవ చూపారు. వీరికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



జి.కొత్తపల్లి జగనన్న ఆరోగ్య సురక్షలో స్టాల్స్‌ను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈవో శ్రీరామమూర్తి



నర్సీపట్నం: శిబిరంలో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి



జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్య సేవల్ని పరిశీలిస్తున్న అధికారులు



మాకవరపాలెం: మందులు అందిస్తున్న ఎంపీపీ సత్యనారాయణ

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం

జి.కొత్తపల్లి వైద్య శిబిరానికి పోటెత్తిన జనం



చీడికాడ జి.కొత్తపల్లి: జగనన్న ఆరోగ్య సురక్షపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో జయప్రకాశరావు

మాడుగుల రూరల్: రోగులకు మెరుగైన వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యం కల్పించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ సీఈవో పి.శ్రీరామమూర్తి అన్నారు. చీడికాడ మండలం, జి.కొత్తపల్లి ఎంపీయూపీ స్కూల్లో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే ప్రత్యేక వైద్య శిబిరాల్లో బీపీ, సుగర్ బాధితులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి ఈ శిబిరాలు ఒక వరంలాంటివన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ శిబిరంలో 380 మంది రోగులను దాడి అప్పారావునాయుడు, సునీల్ తదితర వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీడీవో జయప్రకాశరావు జగనన్న సురక్ష కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. జెడ్పీటీసీ సభ్యురాలు లాలం శారదలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు లాలం జానకీరామ్, వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిరికి శ్రీనివాసరావు, స్థానిక నాయకులు పి.సాయి తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ: కొత్త ఎల్లవరం గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఉదయం నుంచే రోగులు భారీ సంఖ్యలో శిబిరం వద్ద బారులు తీరారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన శిబిరంలో 569 మంది రోగులకు వివిధ పరీక్షలు జరిపి, అవసరమైన వైద్య సేవలు, మందులు ఉచితంగా అందించారు. శిబిరంలో వైద్య సేవలు అందుతున్న తీరును జిల్లా అదనపు వైద్యాధికారిణి కె.వీరజ్యోతి ప్రత్యేకంగా పరిశీలించారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక ప్రజలతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు జి.లత, ఆశ్వనిశైలజ, శ్యామ్, మధుసూదనరావుతో పాటు జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, సీహెచ్‌వో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జె.నాయుడుపాలెంలో 329 మందికి వైద్యం

రోలుగుంట : ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష అమలు చేస్తున్నారని జె.నాయుడుపాలెం సర్పంచ్ బగుడు వెంకట రమణ అన్నారు. గ్రామంలో బుధవారం నిర్వహించిన ఈ శిబిరంలో వైద్యులు శాలిని, మౌనిక, ధీరజ్, సునీత, సాయిచరణ్ 329 రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. స్థానిక అంగన్‌వాడీ వర్కర్లు లో కాస్ట్, నో కాస్ట్, స్థానికంగా అందుబాటులో ఉండే ఆకుకూరలు, కాయగూరలతో సంపూర్ణ పోషకాహార తయారీపై అవగాహన కల్పించేలా స్టాల్‌ను ఏర్పాటు చేశారు. రక్తపుష్టి గురించి సూపర్‌వైజర్ హేమ, అంగన్‌వాడీ వర్కర్లు వివరించారు.

పీకే గూడెంలో 401 మంది వైద్య సేవలు

నాతవరం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ద్వారా గ్రామంలోనే పేదలకు అన్ని రకాలు వైద్య సేవలు అందించడంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రజల్లో మరింతగా ఆదరణ పెరుగుతోందని సర్పంచ్, వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని పీకే గూడెంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరంలో 401 మంది రోగులను పరీక్షించి, మందులు పంపిణీ చేశారు. వృద్ధులు, దివ్యాంగులను వలంటీర్లు, సర్పంచ్ నాగేశ్వరరావు దగ్గరుండి మరీ వైద్య శిబిరానికి తీసుకు వచ్చి, వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్ఎస్‌వీ శ్రీనివాస్‌నాయుడు, ఎంఈవో కామిరెడ్డి వరహాలబాబు, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ చినబాబు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి అచ్చెర్ల వరహాలబాబు, వైద్యాధికారులు ఎస్.మల్లిఖార్జునరావు పద్మప్రియ, చంద్రశేఖర్, ఎం.రాజేష్‌నాయుడు పాల్గొన్నారు.

రోగులకు అండ జగనన్న ఆరోగ్య సురక్ష

చోడవరం: అనారోగ్యాలతో బాధపడుతున్న అనేక మంది రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష వరంలా మారింది. చోడవరం పట్టణం సచివాలయం-1 పరిధిలో బాలికల హైస్కూల్లో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 8 మంది వైద్యులు పాల్గొని, వివిధ ఆరోగ్య సమస్యలపై వచ్చిన 368 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. చోడవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని వైఎస్సార్‌సీపీ వైద్యుల విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బండారు సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రతినిధి పప్పల జయదేవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వ ఆస్పత్రులను ఆధునికీకరించడంతోపాటు, ఆరోగ్యశ్రీ, 108, 104 సేవల్ని విస్తృతం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎంపీపీ గాడి కాసు, ఎంపీడీవో శ్యామ్‌సుందర్, ఈవోపీఆర్డీ చైతన్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల రమేష్, వార్డు మెంబర్లు చిటికెల నాగేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు బొగ్గు శ్యామల, మండల సచివాలయ కన్వీనర్ పతివాడ అప్పారావు, పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష ప్రజారోగ్యానికి రక్ష

నర్సీపట్నం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజారోగ్యానికి శ్రీరామ రక్ష అని ఎంపీపీ సుర్ల రాజేశ్వరి అన్నారు. మండలంలోని గురందరపాలెంలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె సందర్శించారు. శిబిరంలో స్పెషలిస్టు వైద్యులు టి.శ్రీధర్, ఇందు భార్గవి, టి.సుమ, రవితేజ 600 మంది రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం, సర్పంచ్ శానపతి వెంకటరత్నం, ఎంపీడీవో జయమాధవి, పార్టీ నాయకులు సుర్ల శేఖర్, ఇన్నం రమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షలో 531 మందికి వైద్య సేవలు

బుచ్చెయ్యపేట: బుచ్చెయ్యపేట మండలం విజయ రామరాజుపేట గ్రామంలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 531 మందికి వైద్య సేవలు అందించారు. జెడ్పీటీసీ దొండా రాంబాబు, సర్పంచ్ ఎల్లపు విజయ్‌కుమార్, కోఆపరేటివ్ అధ్యక్షుడు ఎల్లపు గోవిందలు వైద్య శిబిరాన్ని, మందుల కౌంటర్లను ప్రారంభించారు.



సర్పంచ్ నాగేశ్వరరావు సాయంతో వైద్య శిబిరానికి వస్తున్న వృద్ధురాలు గాడి వరహాలమ్మ

వైద్యులు శకుంతల, శృతి, రామకృష్ణ, కిరణ్ కుమార్, ఇతర సిబ్బంది రోగులను పరీక్షించి వైద్య సేవలు, మందులు అందించారు. ఎంపీటీసీ బాలకృష్ణ, ఉప సర్పంచ్ జగ్గు, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సువర్ణరాజు, ఈవోపీఆర్డీ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాకవరపాలెం: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి విశేష స్పందన లభించింది. మండలంలోని జి.కోడూరులో జరిగిన ఈ శిబిరానికి సచివాలయ పరిధిలోని 570 మంది రోగులు హాజరయ్యారు. వీరికి స్థానిక వైద్యులతోపాటు స్పెషలిస్ట్ వైద్యులు పరీక్షలు నిర్వహించి, మందులు అందించారు. 10 మంది రోగులకు మెరుగైన చికిత్సలు అవసరమని గుర్తించారు. ఈ శిబిరానికి హాజరైన ఎంపీపీ రుత్తల సత్యనారాయణ రోగులకు అందుతున్న సేవలను పరిశీలించి, మందులు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాదరావు, ఎంఈవో మూర్తి, స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు బొడ్డేటి వెంకటరమణ, తోట సత్తిబాబు, వెలగా రమణ, జగన్నాథరావు, యూత్ అధ్యక్షుడు శ్రీను, సచివాలయ, వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆడపిల్లను బతకనిద్దాం.. ఎదగనిద్దాం

ఆడపిల్లను పుట్టనిద్దాం. బతకనిద్దాం. చదవనిద్దాం. ఎదగనిద్దాం. ఆడపిల్ల దేశానికి గర్వకారణం అంటూ ఊరూవాడా అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం



మాట్లాడుతున్న గ్రంథాలయ అధికారి దమయంతి

నర్సీపట్నం: స్థానిక శాఖా గ్రంథాలయంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. గ్రంథాలయ అధికారి పి.దమయంతి మాట్లాడుతూ విద్య ద్వారానే ఆడ, మగ అనే అసమానత్వం తొలగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆడపిల్లలు ఇష్టపడి చదివి ప్రయోజకులు కావాలన్నారు. విశ్రాంత గ్రంథాలయ అధికారి మురళి మాట్లాడుతూ బాల్యవివాహాలు, ఆత్మహత్యలకు దూరంగా ఉండాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని కష్టపడి చదవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ హైస్కూల్ పీడీ అచ్చమ్మ, విశ్రాంత ఉపాధ్యాయులు పి.ప్రభాకరరావు, ఎన్టీఆర్ మినీ స్టేడియం పుస్తక నిక్షిప్త కేంద్రం నిర్వాహకులు పి.శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోలుగుంట: మండలంలోని బీబీ పట్నం జెడ్పీ హైస్కూల్లో సిబ్బంది అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు సత్ప్రవర్తన, విద్య ప్రాముఖ్యత, విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు హెచ్‌ఎం అప్పారావు, ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి ప్రశంసా పత్రాలు అందించారు.



బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు.. బాలికల వేషధారణ

మాకవరపాలెం: మండలంలోని తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు ఆరు దశలకు సంబంధించి వేషధారణలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.రాము, ఉపాధ్యాయులు లోవరాజు, సంతోషి, నారాయణరావు పాల్గొన్నారు.

ప్రజలందరి ఆరోగ్యమే సీఎం జగన్ ధ్యేయం

మామిడిపల్లి, కింతాడ వైద్య శిబిరాల్లో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



కింతాడలో పౌష్టికాహార పదార్థాలను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి/కె.కోటపాడు: రాష్ట్ర ప్రజలందరినీ సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్షకు శ్రీకారం చుట్టారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. దేవరాపల్లిలోని మామిడిపల్లి, కె.కోటపాడులోని కింతాడలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను బుధవారం ఆయన సందర్శించారు. అందిస్తున్న వైద్య సేవలు, మందుల పంపిణీ, రక్త పరీక్షలు తదితర సేవలపై ఆరా తీశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో పేదలు ఇబ్బంది పడకూడదనే పైసా ఖర్చు లేకుండా ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా పొందే అవకాశం సీఎం జగన్ కల్పించారని కొనియాడారు. అవసరమనుకున్న రోగులకు పట్టణంలోని కార్పొరేట్ ఆస్పత్రుల్లో చేర్పి, వైద్యం అందించనున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంతోపాటు విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులకు పెద్దపీట వేశారని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం పరితపించే ఇలాంటి ముఖ్యమంత్రిని మరోసారి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. మామిడిపల్లి నుంచి ఎం.అలమండ రోడ్డుకు నిధుల మంజూరుకు సీఎం జగన్ అంగీకరించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మామిడిపల్లి గ్రామస్తులు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మామిడిపల్లి వైద్య శిబిరంలో గైనిక్ వైద్య నిపుణులు డా.కల్యాణి, చిన్నపిల్లల వైద్య నిపుణుడు డా.ప్రశాంత్, జనరల్ ఫిజీషియన్లు డా.బి.హారిక, ఇ.పూజ్యమేఘనలు 349 మందికి వైద్య సేవలందించారు. కింతాడ శిబిరంలో కింతాడ, బత్తివానిపాలెం, జోగన్నపాలెం, గొల్లలపాలెం, గంగాభవానీపాలెం, బొట్టవానిపాలెం, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన 429 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి, వైద్యసేవలు, ఉచిత మందులు అందించినట్లు వైద్యాధికారి నిర్మల తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీలు కిలపర్తి రాజేశ్వరి, రెడ్డి జగన్‌మోహన్, జెడ్పీటీసీ కర్రి సత్యం, ఎంపీడీవో కె.శచీదేవి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబూరావు, సర్పంచ్‌లు కర్రి సూరినాయుడు, బండారు ఈశ్వరమ్మ, రెడ్డి సూర్యనారాయణ, ఉప సర్పంచ్‌లు చల్లా సుధాకర్, బండారు ముత్యాలనాయుడు, తహసీల్దార్ ఎం.లక్ష్మి, పంచాయతీ సెక్రటరీలు సుధాకర్, అనురాధ, ఎంపీటీసీ పంచాడ సింహాచలంనాయుడు, ఆర్బీకే చైర్మన్ బండారు అక్కన్నపాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

శిరిపురం, గొప్పూరు రహదారి కష్టాలకు చెక్

- డిప్యూటీ సీఎం బూడి కృషితో రూ.5.30 కోట్లు మంజూరు



మాడుగుల మండలం శిరిపురం గిరి గ్రామానికి రోడ్డు నిర్మాణ పనులు

మాడుగుల: మండల కేంద్రానికి అత్యంత దూరంలో వెనుకబడి ఉన్న శిరిపురం, గొప్పూరు గిరి గ్రామాలకు కొండబాటలే దిక్కు. ఒకవైపు పెద్దేరు జలాశయం మరొక వైపు జి.మాడుగుల పర్వతాలు ఉండడంతో రహదారి సౌకర్యంలేక గిరి ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. వీరి కష్టాలను డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు స్వయంగా చూశారు. దీంతో సుమారు 150 మంది మాత్రమే జనాభా ఉన్న శిరిపురం, గొప్పూరు గిరి గ్రామాల అభివృద్ధికి రూ 5.30 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో రావిపాలెం నుంచి గొప్పూరు మీదుగా శిరిపురం వరకు 3.8 కి.మీ. రోడ్డు నిర్మాణం జోరుగా సాగుతోంది. దీంతో తమ తాతలు, తండ్రుల నుంచి ఆశగా ఎదురు చూసిన రహదారి కష్టాలు తీరి, తమ కలలు ఫలించాయని గిరి గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి, డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడుకు రుణపడి ఉంటామంటూ, కృతజ్ఞతలు తెలిపారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ



కోర్టు ప్రాంగణం ఎదుట న్యాయవాదుల నిరసన

చోడవరం రూరల్: స్టేట్ బార్ కౌన్సిల్ కోర్టు ఫీ స్టాంపు ధరను విపరీతంగా పెంపు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం స్థానిక కోర్టులలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. చోడవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాండ్రేగుల డేవిడ్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణం ఎదుట తమ నిరసన వ్యక్తం చేశారు. కోర్టుఫీ స్టాంపుల రేటును పెంపు చేయడంతో కక్షిదారులపై భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల విధుల బహిష్కరణతో సోమవారం నాటి కోర్టు లావాదేవీలకు హాజరైన కక్షిదారులు చాలా సమయం నిరీక్షించారు. ఎప్పటికీ న్యాయవాదులు విధులకు హాజరుకాకపోవడంతో కేసులు వాయిదా పడి, నిరాశగా వెనుదిరిగారు. నిరసన ప్రదర్శనలో స్థానిక బార్ అసోసియేషన్ కార్యదర్శి గొర్లె కృష్ణవేణి, పూర్వపు అధ్యక్షుడు పోతల ప్రకాశరావు, న్యాయవాదులు గూనూరు లక్ష్మీనారాయణ, కామిరెడ్డి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

నర్సీపట్నం: జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో పీఏసీఎస్ ఆధ్వర్యంలో రామారావుపేటలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరాన్ని పీఏసీఎస్ అధ్యక్షుడు గుడివాడ సన్యాసినాయుడు ప్రారంభించారు. 123 మంది రోగులు హాజరై, కళ్ల పరీక్షలు చేయించుకున్నారు. ఆప్తాలమిక్ అధికారి వరహాలు పరీక్షించి, ఉచితంగా మందులు, కళ్లజోళ్లు అందించారు. 42 మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. వీరికి శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రిలో ఉచితంగా ఆపరేషన్లు చేస్తామన్నారు. శిబిరంలో పీఏసీఎస్ సెక్రటరీ పైడిరాజు, క్యాంపు డిప్యూటీ మేనేజర్ ఎం.అరుణ్‌కుమార్, క్యాంపు కోఆర్డినేటర్ అశ్వనీకుమార్, పీఏసీఎస్ సభ్యులు గవిరెడ్డి స్వామినాయుడు, గవిరెడ్డి శ్రీను, నర్సింగ్ స్టాఫ్ గంగమ్మ పాల్గొన్నారు.

సాగరం కాలనీ స్కూల్లో వైద్య శిబిరం నేడు

మాడుగుల రూరల్: మండలంలోని సాగరం పంచాయతీ శివారు సాగరం కాలనీ పాఠశాలలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు భానోదయ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రాపేట రామకొండలరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. తగరపువలస సమీపంలోని సంగివలసలోనున్న అనిల్‌నీరుకొండ ఆస్పత్రి సహకారంతో గ్రామ సర్పంచ్ కొట్ని జయమ్మ ప్రోత్సాహంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఈ శిబిరం కొనసాగుతుందన్నారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారిని ఆస్పత్రికి తరలించి, ఉచిత చికిత్స అందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని పరిసర గ్రామాల ప్రజలంతా వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

వరిపంటలో తెగుళ్లపై అప్రమత్తత అవసరం

దేవరాపల్లి: వరి పంటలో పాము పొడ, ఆకుముడత తెగులు, ఎలుకల సమస్యలను గుర్తించామని, వీటి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) సమన్వయకర్త డా. ఎస్.రాజ్‌కుమార్ తెలిపారు. పెదనందిపల్లిలో కేవీకే, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్తంగా ప్లాంట్ హెల్త్ క్లినిక్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో పాము పొడ తెగులు నివారణకు హెక్సాకొనజాల్ 2 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఆకు ముడత తెగులు నివారణకు లీటరు నీటిలో ఎసిఫేట్ 1.5 గ్రాములను కలిపి పంటకు పిచికారీ చేస్తే సరిపోతుందన్నారు. శాస్త్రవేత్త డా.సౌజన్య మాట్లాడుతూ కాటుక తెగులు నివారణకు లీటర్ నీటికి ప్రొపికొనజోల్ 1 మి.లీ. చొప్పున పిచికారీ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సోమిరెడ్డి సన్నిబాబు, ఎంపీటీసీ రొంగలి నారాయణమ్మ, కేవీకే ప్రతినిధులు డా.సత్తిబాబు, డా.కిశోర్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

హిందీ నేర్చుకుంటే భవిష్యత్తుకు భరోసా

చోడవరం రూరల్: విద్యార్థి దశలో హిందీ భాషను నేర్చుకోవడం ద్వారా భవిష్యత్‌లో ఉన్నతంగా స్థిరపడేందుకు ఎంతగానో ఉపకరిస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.రాధాకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హిందీ ఆధ్వర్యంలో జాతీయ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ భాష హిందీ నేర్చుకున్న విద్యార్థులు దేశంలో ఎక్కడైనా రాణించగలరన్నారు. మొదటి సెమిస్టర్లో హిందీలో అధిక మార్కులు సాధించిన ముగ్గురికి నగదు బహుమతులు అందించనున్నట్లు పూర్వ హెచ్‌వోడీ బి.లక్ష్మి ప్రకటించారు. ప్రస్తుత హెచ్‌వోడీ పి.సూర్యవతి ఆధ్వర్యంలో ఉత్తమంగా నిలిచిన ముగ్గురు విద్యార్థులు యు.అరుణకుమారి, డి.నూకరాజు, బి.వేణులకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున అందించారు. వైస్ ప్రిన్సిపాల్ పి.కిరణ్‌కుమార్, లైబ్రేరియన్ డి.మాల్యాద్రి పాల్గొన్నారు.

గొర్రెలు, మేకల పెంపకంలో జాగ్రత్తలు

కె.కోటపాడు : గొర్రెలు, మేకల పెంపకంలో ఆరోగ్య జాగ్రత్తలను పాటించాలని పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.బైరాగి తెలిపారు. మండలంలోని గొల్లలపాలెం గ్రామంలో పెంపకందారులకు పశు విజ్ఞానబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు ప్రతీ మూడు నెలలకు ఓసారి నట్టల నివారణ మందు, ఆరుమాసాలకోసారి పీపీఆర్, నీలినాలుక వ్యాక్సిన్ వేయించాలన్నారు. మందలోని విత్తన పొట్టేళ్లను ఏటా మార్చాలన్నారు. పశువైద్య సహాయకుడు శివకుమార్ పాల్గొన్నారు.

బీబీ పట్నం హైస్కూల్‌కు రూ.25 వేలు వితరణ

రోలుగుంట: మండలంలోని బీబీ పట్నం జెడ్పీ హైస్కూల్లో అవసరమైన బోధనా పరికరాల కొనుగోలుకు దుబాయ్ వ్యాపారవేత్త పొన్నాడ శివశంకర్ రూ.25 వేలు వితరణ చేశారు. హెచ్‌ఎం ఎస్.అప్పారావుకి బుధవారం నిర్వహించిన స్కూల్ కమిటీ సమావేశంలో ఈ సాయాన్ని అందించారు. ఈ నగదుతో ప్రింటర్, స్కానర్, ఇతర అవసరమైన పరికరాలను కొనుగోలు చేయనున్నట్లు హెచ్‌ఎం తెలిపారు. దాతకు పీఎంసీ చైర్మన్ కిశోర్ గుప్తా కృతజ్ఞతలు తెలిపారు.

రాయితీలు సద్వినియోగం చేసుకోండి

మాడుగుల: ప్రతి రైతు భరోసా కేంద్రంలో పశువైద్య శాఖ సిబ్బంది అందుబాటులో ఉంటున్నారని పాడేరు డివిజన్ సహాయ సంచాలకులు నరసింహులు అన్నారు. బుధవారం స్థానిక అగ్రీ ల్యాబ్‌లో చీడికాడ, మాడుగుల మండలాలకు చెందిన పశువైద్యశాఖ సిబ్బంది, గోపాలమిత్రలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పశు సంవర్ధక శాఖ ద్వారా అందించే రాయితీలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం స్థానిక ప్రాంతీయ పశు వైద్య శాఖ, డి.గొటివాడ ఆర్బీకేలో రికార్డులు పరిశీలించి, పాడి పశువులకు మెరుగైన సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సహాయ సంచాలకుడు వి.చిట్టినాయుడు పాల్గొన్నారు.